18-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

“మధురమైన పిల్లలూ - దైహిక సంబంధాలలో బంధనము ఉంది, కావుననే దుఃఖముంది, ఆత్మిక సంబంధములో ఉన్నట్లయితే అపారమైన సుఖము లభిస్తుంది, ఒక్క తల్లి-తండ్రి యొక్క స్మృతి ఉంటుంది”

ప్రశ్న:- ఏ నషాలో ఉన్నట్లయితే మాయపై విజయము పొందే ధైర్యము వస్తుంది?

జవాబు:- కల్ప-కల్పమూ మేము తండ్రి స్మృతి ద్వారా శత్రువైన మాయపై విజయులుగా అయి వజ్రతుల్యంగా అయ్యాము అన్న నషా ఉండాలి. స్వయంగా భగవంతుడు మాకు తల్లి-తండ్రి, ఈ స్మృతి లేక నషా ద్వారా ధైర్యం వస్తుంది. ధైర్యాన్ని ఉంచే పిల్లలు తప్పకుండా విజయులుగా అవుతారు మరియు సదా ఈశ్వరీయ సేవలోనే తత్పరులై ఉంటారు.

పాట:- నిన్ను పిలవాలని మనస్సు కోరుకుంటోంది... (తుమ్హారే బులానే కో జీ చాహ్తా హై...)

ఓం శాంతి. దేవీ-దేవతల పూజారులు పారలౌకిక తల్లి-తండ్రిని తలచుకుంటూనే వచ్చారు మరియు తమకు భక్తి ఫలాన్ని ఇవ్వడానికి ఆ తల్లి-తండ్రి తప్పకుండా రావాల్సి ఉంటుంది అని భక్తులకు కూడా తెలుసు. ఇప్పుడు ఆ తల్లి-తండ్రి ఎవరు - పాపం వారికి ఇది తెలియదు. వారు పిలుస్తూ ఉంటారు, దీని ద్వారా వారికి సంబంధం తప్పకుండా ఉంది అన్నది నిరూపించబడుతుంది. ఒకటి లౌకిక సంబంధము, ఇంకొకటి పారలౌకిక సంబంధము. లౌకిక సంబంధాలైతే అనేక రకాలవి ఉన్నాయి. చిన్నాన్న, పెదనాన్న, మామయ్య మొదలైనవన్నీ లౌకిక బంధనాలు, అందుకే పరమపిత పరమాత్మను పిలుస్తారు. సత్యయుగంలో ఏ బంధనమూ ఉండదని పిల్లలకు తెలుసు. మేమిప్పుడు బంధనములో ఉన్నాము, మీ సంబంధములోకి రావాలనుకుంటున్నాము అని తండ్రిని పిలుస్తారు. మేము అనేక రకాల బంధనాలలో ఉన్నామని భక్తులకు గుర్తుంది. దేహ స్మరణ ఉన్న కారణంగా బంధనాలు ఎన్నో ఉన్నాయి. దేహీ సంబంధములో ఒక్క తల్లి-తండ్రియే గుర్తుంటారు. లౌకికమైనవారిని మరియు పారలౌకికమైనవారిని స్మృతి చేయడానికి రాత్రికి-పగలుకు ఉన్నంత తేడా ఉంది. ఇది దైహిక బంధనము మరియు అది ఆత్మిక సంబంధము. దైహిక సంబంధములో సత్యయుగంలో ఉంటారు ఎందుకంటే అక్కడ సుఖ సంబంధము అని అంటారు. ఇక్కడేమో దుఃఖపు బంధనము అని అంటారు. దీనిని సంబంధము అని అనరు. ఈ విషయాల గురించి ఇంతకుముందు తెలియదు. ఇప్పుడు అర్థం చేసుకున్నారు. ఓ తల్లి-తండ్రి రండి అని తప్పకుండా పిలిచేవారు. తండ్రి అయితే తప్పకుండా అందరికీ సుఖాన్నే ఇస్తారు. కానీ తండ్రి ఏ సుఖాన్ని ఇస్తారు - ఇది ఎవ్వరికీ తెలియదు. ఇప్పుడు తండ్రితో సంబంధము ఉంది, వారి ద్వారా సదా సుఖము లభిస్తుంది. సుఖాన్ని సంబంధము అని, దుఃఖాన్ని బంధనము అని అంటారు. కావున పిల్లలు తల్లి-తండ్రిని పిలుస్తారు - మీరు వచ్చి ఇటువంటి మధురాతి మధురమైన విషయాలను వినిపించండి అని. వారు ఇన్ డైరెక్టుగా పిలుస్తారు, మీరు డైరెక్టుగా పిలుస్తారు. వారు కూడా - ఓ పరమపిత పరమాత్మా అని తలచుకుంటారు. తండ్రి ఉన్నారు కావున తప్పకుండా తల్లి కూడా ఉండాలి. లేకపోతే తండ్రి ఎలా రచిస్తారు? శివబాబాకు పిల్లలు ఉత్తరం ఎలా రాస్తారు? మామూలుగా అయితే వారు చదవలేరు. శివబాబా అయితే ఇక్కడ కూర్చున్నారు కావున శివబాబా కేరాఫ్ బ్రహ్మా అని రాస్తారు. శివబాబా తప్పకుండా ఏదో ఒక శరీరాన్ని ధరిస్తారు. ఆత్మలు మరియు పరమాత్మ చాలాకాలం దూరంగా ఉన్నారు అని గానం చేస్తారు కూడా, వారిని సద్గురువు అని అంటారు. వారు సర్వుల సద్గతిదాత. వారు వచ్చి ఈ శరీరంలోకి ప్రవేశిస్తారు. ఆ తర్వాత వీరికి 84 జన్మల రహస్యాన్ని కూర్చొని తెలియజేస్తారు. బ్రహ్మా యొక్క రాత్రి, బ్రహ్మా యొక్క పగలు అని అంటూ ఉంటారు. మొదట రచయిత అయిన పరమపిత పరమాత్మ ఉన్నారు. వారు బ్రహ్మా, విష్ణు, శంకరులను రచిస్తారు. తప్పకుండా పరమపిత, బ్రహ్మా యొక్క రాత్రిని మళ్ళీ బ్రహ్మా యొక్క పగలుగా తయారుచేయడానికి వస్తారు. ప్రజాపిత బ్రహ్మా యొక్క పగలు అంటే ప్రజాపిత బ్రహ్మాకుమార-కుమారీలకు కూడా పగలు అవుతుంది. పగలు అని సత్య-త్రేతా యుగాలను అంటారు. రాత్రి అని ద్వాపర-కలియుగాలను అంటారు. ఇప్పుడు పిల్లలైన మీరు తండ్రి నుండి స్వర్గ వారసత్వాన్ని తీసుకునేందుకు వచ్చారు. వారి గురించే - త్వమేవ మాతాశ్చ పిత అని పాడుతారు... సఖుని రూపములో తేలికగా వచ్చి ఆహ్లాదపరుస్తారు. ముఖ్యమైనవి మూడు సంబంధాలు - తండ్రి, టీచర్, సద్గురువు. వీటి వలనే లాభముంది. మిగిలిన చిన్నాన్న, పెదనాన్న, మామయ్య మొదలైన సంబంధాల విషయమేదీ లేదు. కావున సంపూర్ణమైన తండ్రే వచ్చి పిల్లలను సంపూర్ణముగా తయారుచేస్తారు. 16 కళల సంపూర్ణులుగా మీరు తయారవుతున్నారు. మీరు అనుభవజ్ఞులు. ఇతరులెవరైనా ఎలా

తెలుసుకోగలరు. ఎప్పటివరకైతే పిల్లలైన మీ సాంగత్యములోకి రారో, అప్పటివరకూ వారు ఎలా అర్థం చేసుకోగలరు.

భక్తి మార్గములో కూడా బంధనం ఉందని ఇప్పుడు మీకు తెలుసు. ఎప్పుడైతే రావణుడి రూపీ పంచ వికారాల బంధనములో ఉంటారో, అప్పుడే తలచుకుంటారు. తండ్రి పేరే లిబరేటర్ (ముక్తిప్రదాత). ఆంగ్ల పదం చాలా బాగుంది. విముక్తులుగా చేసేది మనుష్యులనే. దుఃఖాల నుండి విముక్తులుగా చేయడం జరుగుతుంది, మాయ బంధనాల నుండి విముక్తులుగా చేయడానికి వస్తారు. వారు మార్గదర్శకుడు కూడా. దోమల గుంపు వలె అందరినీ తిరిగి తీసుకువెళ్తారని గీతలో కూడా ఉంది, కావున తప్పకుండా వినాశనం కూడా జరుగుతుంది. బ్రహ్మా ద్వారా స్థాపనను, శంకరుని ద్వారా వినాశనమును చేయిస్తారని అంటూ ఉంటారు కూడా. మరి ఎవరైతే స్థాపన చేస్తారో, వారి ద్వారానే పాలన కూడా జరుగుతుంది. ఇప్పుడు మీరు నంబరువారు పురుషార్థానుసారంగా తయారవుతున్నారు. దేహ బంధనాలను బుద్ధి నుండి తెంచివేయాలి. సన్యాసులైతే ఇళ్ళు-వాకిళ్ళను వదిలి పారిపోతారు. మీరు గృహస్థ వ్యవహారంలో ఉంటూ రాజయోగాన్ని నేర్చుకుంటారు. జనకుని ఉదాహరణ కూడా ఉంది. అతను వెళ్ళి తర్వాత అనుజనకునిగా అయ్యారు. చాలామంది పిల్లలు ఏమంటారంటే - జనకుని వలె మేము మా రాజధానిలో ఉంటూ జ్ఞానాన్ని తీసుకుంటాము అని. తమ ఇంటికైతే ప్రతి ఒక్కరూ రాజే కదా. యజమానిని రాజు అనే అంటారు. తండ్రి అంటారు, అతనికి భార్యా, పిల్లలు మొదలైనవారు ఉంటారు - అది హద్దులోని రచన. రచనను రచిస్తారు కూడా, పాలన కూడా చేస్తారు, కానీ సంహరించలేరు ఎందుకంటే సృష్టి అయితే వృద్ధి అవ్వాల్సిందే. అందరూ జన్మనిస్తూనే ఉంటారు. కేవలం అనంతమైన తండ్రే వచ్చి కొత్త రచనను రచిస్తారు మరియు పాతదానిని వినాశనం చేయిస్తారు. కొత్త సృష్టి యొక్క స్థాపనను మరియు పాతదాని యొక్క వినాశనమును బ్రహ్మా, విష్ణు, శంకరుల రచయిత అయిన పరమపిత పరమాత్మయే చేస్తారు. ఈ విషయాలను పిల్లలైన మీరు మంచి రీతిలో అర్థం చేసుకుంటారు. విషయాలైతే చాలా సహజమైనవి. దీనికి సహజ యోగము లేక స్మృతి అన్న పేరు పెట్టడం జరిగింది. భారత్ యొక్క జ్ఞానము మరియు యోగము ప్రసిద్ధమైనవి.

తండ్రి ఇప్పుడు పిల్లలైన మీకు దైవీ మతాన్ని ఇస్తారు, దీని ద్వారా మీరు సదా హర్షితముగా ఉంటారు. తల్లి-తండ్రి ద్వారానే కొత్త సృష్టి యొక్క రచన జరుగుతుంది. తమకు ఖుదాయే జన్మనిచ్చారనైతే - అందరికీ తెలుసు. ఖుదా ఎలా వచ్చి కొత్త సృష్టిని రచిస్తారు అన్నది ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు. వారు కొత్త సృష్టిని దత్తత తీసుకుంటారు. తల్లి-తండ్రి అయితే తప్పకుండా ఉన్నారు. తండ్రి ఉన్నారు, స్వయం వారే వీరి ద్వారా దత్తత తీసుకుంటారు అంటే వీరు పెద్ద తల్లి అయినట్లు. మొదటి నంబరులో సరస్వతిని దత్తత తీసుకున్నారు. తండ్రి వీరిలోకి ప్రవేశించారు కదా. ఈ మమ్మా దత్తత తీసుకోబడినవారు. మీకైతే వారు తల్లి-తండ్రి అవుతారు, నాకైతే వారు పతి కూడా అవుతారు మరియు పిత కూడా అవుతారు. నాలోకి ప్రవేశించి నన్ను వారి పత్నిగా కూడా చేసుకున్నారు మరియు కొడుకుగా కూడా చేసుకున్నారు. ఇవి చాలా రమణీకమైన విషయాలు, ఇవి సమ్ముఖంగా వినవలసినవి. మీలో కూడా నంబరువారుగా అర్థం చేసుకుంటారు. ఒకవేళ అందరూ అర్థం చేసుకున్నట్లయితే మరి అర్థం చేయించండి. అర్థం చేయించలేకపోతున్నారంటే ఏమీ అర్థం చేసుకోలేనట్లే. జడమైన బీజము నుండి వృక్షం ఎలా జన్మిస్తుంది, ఇది ఎవరైనా వెంటనే చెప్పగలరు. ఈ అనంతమైన వృక్షం యొక్క జ్ఞానాన్ని, ఎప్పటివరకైతే తండ్రి వచ్చి అర్థం చేయించరో అప్పటివరకూ ఎవరూ అర్థం చేసుకోలేరు. మనం తండ్రి నుండి రాజయోగాన్ని నేర్చుకుని వారసత్వాన్ని తీసుకుంటున్నామని మీకు తెలుసు. ఇది బుద్ధిలో ఉండాలి. ఇది డబుల్ సంబంధము. అక్కడ సింగల్ సంబంధమే ఉంటుంది. అక్కడ పారలౌకిక తండ్రిని స్మృతి చేయరు. ఇక్కడ ఇవన్నీ బంధనాలు. ఈ సమయంలో మనం ఈ బంధనాలలో కూడా ఉన్నామని మీకు తెలుసు. ఈ బంధనాల నుండి విడిపించుకునేందుకు ఇప్పుడు తండ్రి యొక్క సంబంధములోకి వచ్చాము. ఈ రోజుల్లో ఎన్ని మతాలు ఏర్పడ్డాయి. పరస్పరంలో కొట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉంటారు. నీటి కోసము, భూమి కోసము కూడా కొట్లాడుకుంటూ ఉంటారు. ఇది మా హద్దులో ఉంది, ఇది మీ హద్దులో లేదు అని అనుకుంటూ ఉంటారు. పూర్తిగా హద్దులలోకి వచ్చేసారు. భారతవాసులు సత్యయుగంలో అనంతమైన యజమానులుగా ఉండేవారు అన్న విషయాన్ని మర్చిపోయారు. ఎవరైతే యజమానులుగా ఉండేవారో, వారే మళ్ళీ మర్చిపోతారు. మర్చిపోవడం కూడా తప్పనిసరి, అప్పుడే తండ్రి మళ్ళీ వచ్చి అర్థం చేయిస్తారు. ఈ విషయాల గురించి ఇప్పుడు మీకు తెలుసు. అక్కడ ఉన్నది బంధనము. ఇక్కడ మాత-పితతో సంబంధము ఉంది. మనం శ్రీమతంపై నడుస్తూ అపారమైన సుఖ వారసత్వాన్ని పొందుతున్నామని మీకు తెలుసు. తండ్రి అంటారు - నేను మీకు సుఖ వారసత్వాన్ని ఇస్తాను. మరి శాపాన్ని ఎవరిస్తారు? మాయా రావణుడు. శాపంలో దుఃఖం ఉంటుంది, వారసత్వంలో సుఖం ఉంటుంది. మనుష్యులకు దుఃఖ వారసత్వాన్ని ఎవరు ఇస్తారు అన్నది మనుష్యులకు తెలియదు. తండ్రి సత్యయుగాన్ని స్థాపన చేస్తారు కావున తప్పకుండా సుఖ వారసత్వాన్నే ఇస్తారు. తండ్రిని ఏమైనా దుఃఖ వారసత్వాన్ని

ఇచ్చేవారు అని అంటారా. దుఃఖాన్ని శత్రువులు ఇస్తారు. కానీ ఈ విషయాలను ఎవరూ అర్థం చేసుకోరు. ఎక్కడి విషయాన్ని ఎక్కడికి తీసుకువెళ్ళారు. లంక దోచుకోబడుతుంది, బంగారాన్ని తీసుకువస్తారు అని అంటారు. నిజానికి బంగారాన్ని సిలాన్ లో ఏమీ పెట్టలేదు. బంగారము గనుల నుండి లభిస్తుంది. అక్కడక్కడా నదుల నుండి కూడా లభిస్తుంది.

ఇది అనాది ప్రపంచ నాటకము అని పిల్లలు తెలుసుకున్నారు. పిల్లలైన మీ బుద్ధిలో నంబరువారు పురుషార్థానుసారంగా కూర్చుంది. ఎవరైతే అర్థం చేసుకోరో మరియు అర్థం చేయించలేరో, వారు ఏ పదవిని పొందుతారు! వారు చదువుకున్నవారి ముందు తల వంచుతారు. రాజు, రాణి మరియు ప్రజలలో తేడా అయితే ఉంది కదా. ఏ విధంగా ఈ మమ్మా-బాబా వెళ్ళి ఉన్నత పదవిని పొందుతారో, అలాగే మీరు కూడా పురుషార్థం చేసి ఎంతగా చదవాలంటే మమ్మా-బాబాల సింహాసనంపై కూర్చోవాలి, విజయమాలలోని మణులుగా అవ్వాలి. ఎంతో టెంప్టేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఇది రాజయోగము కదా. మీరు రాజయోగము ద్వారా రాజ్యాన్ని అయితే పొందండి. పురుషార్థానుసారంగా తక్కువలో తక్కువ ప్రజలుగానైతే తప్పకుండా అవుతారు. ఎల్లప్పుడూ ఫాలో ఫాదర్ అని చెప్పడం జరుగుతుంది. మీరు పిల్లలు కదా. ఆ తండ్రి, తర్వాత ఈ తండ్రి, ఇక్కడ తల్లి కూడా ఉన్నారు. ఈమె నంబరువన్ లో ఫాలో చేస్తున్నారు. మీరు సోదరీ-సోదరులు. తండ్రి అయితే ఒక్కరే ఉండాలి. ఓ గాడ్ ఫాదర్ అని అందరూ అంటారు, అంటే అందరూ సోదరీ-సోదరులైనట్లు. అంతకుమించి వేరే ఏ సంబంధాలు లేవు. సోదరీ-సోదరులు, అంతే. అక్కడైతే వారికి తండ్రి, తాతగారు, సోదరుడు, సోదరి ఎంతోమంది ఉన్నారు. తండ్రి ఒక్కరే ఉన్నారు, తాతగారు కూడా ఒక్కరే ఉన్నారు. ఒకరు ప్రజాపిత బ్రహ్మ, వారి ద్వారా మళ్ళీ రచన రచించబడుతుంది. సోదరీ-సోదరులైన మీరే నంబరువారు పురుషార్థానుసారంగా పదవిని పొందుతారు. మిగిలినవారంతా వెళ్ళి తమ-తమ వృక్షానికి వేలాడుతారు. అది నివాస స్థానము కదా. అక్కడి నుండి మళ్ళీ నంబరువారుగా వస్తారు. ఇక్కడ ఉన్నది జీవనబంధనము. ఆత్మలు అక్కడి నుండి మొట్టమొదట సుఖములోకి వస్తారు, అందుకే మొదట జీవన్ముక్తి ఉంటుంది. మొట్టమొదట స్వర్గములో భారతవాసుల జీవన్ముక్తి ఉంటుంది. ఎన్ని మంచి-మంచి విషయాలను తండ్రి వినిపిస్తారు. నాకైతే ఒక్క సర్వోత్తమమైన టీచర్ తప్ప ఇంకెవ్వరూ లేరు. నాకైతే ఒక్క శివబాబా... అని కన్యలు అంటారు. కన్యలు ఈ విషయంలో పూర్తి అటెన్షన్ పెట్టాలి. ఈ గవర్నమెంటుకు చెందినవారిగా అయిన తర్వాత ఇక ఈశ్వరీయ సేవలో నిమగ్నమవ్వాలి. మళ్ళీ అసురీ సేవను ఎలా చేయగలరు? ప్రతి ఒక్కరి కర్మబంధనాల అనుసారంగా సలహా ఇవ్వడం జరుగుతుంది. వారు బయట పడగలరా లేదా అన్నది చూడడం జరుగుతుంది. మంచి చురుకైన బుద్ధి కలవారు ఎవరైనా ఉంటే 'ఆన్ గాడ్లీ సర్వీస్ ఓన్లీ (కేవలం ఈశ్వరీయ సేవలో మాత్రమే)' అన్నట్లు ఉంటారు. పిల్లలైన మీది ఈశ్వరీయ సేవ, నిర్వికారులుగా తయారుచేసే సేవ. మనము సైన్యము. భగవంతుడు మనకు మాయతో యుద్ధం చేయడం నేర్పిస్తారు. రావణుడు అందరికన్నా పాత శత్రువు. ఇది కేవలం మీకు మాత్రమే తెలుసు. మీరు రావణునిపై విజయాన్ని పొంది వజ్రతుల్యంగా అవుతారు. పిల్లలకు ఆ ధైర్యము, ఆ నషా ఉండాలి. మనుష్యులైతే కొట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉంటారు, అన్ని చోట్లా చూడండి - గొడవలే గొడవలు. మనకు ఎవ్వరితోనూ గొడవ లేదు. తండ్రి అంటారు - నన్ను స్మృతి చేసినట్లయితే మీ వికర్మలు వినాశనమవుతాయి. మాయ దాడి జరగదు. అలాగే వారసత్వాన్ని స్మృతి చేయండి. ఇది కూడా ఎవరికైనా అర్థం చేయించాలి కదా. తండ్రి పరిచయాన్ని ఇచ్చి వారితో బుద్ధియోగాన్ని జోడింపజేయండి. వారు మన తల్లి-తండ్రి. శివబాబా ఉన్నారు, మరి మీ తల్లి ఎవరో చెప్పండి? ఇవి కూడా ఎంత గుహ్యమైన విషయాలు. ఆత్మకు తండ్రి ఎవరు అని మీరు అడుగుతారు. వారు కూడా పరమాత్మ అని రాస్తారు. అచ్ఛా, తల్లి ఎక్కడ ఉన్నారు? తల్లి లేకుండా పిల్లలను ఎలా రచిస్తారు? అప్పుడు జగదాంబ వైపుకు వెళ్తారు. అచ్ఛా, జగదాంబను ఎలా రచించారు? ఇది కూడా ఎవరికీ తెలియదు. బ్రహ్మ పుత్రిక సరస్వతి అని మీకు తెలుసు. ఆమె కూడా ముఖవంశావళి. రచయిత అయితే తండ్రి మాత్రమే. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. నాకైతే ఒక్క సర్వోత్తమమైన టీచర్ తప్ప ఇంకెవ్వరూ లేరు - ఈ నిశ్చయంతోనే మాత-పితల సమానంగా చదువును చదవాలి. పురుషార్థములో పూర్తిగా ఫాలో చేయాలి.

2. దేహ బంధనాలను బుద్ధి ద్వారా తెంచివేయాలి. దైవీ మతముపై నడుస్తూ సదా హర్షితంగా ఉండాలి. ఈశ్వరీయ సేవ చేయాలి.

వరదానము:- పక్కకు తప్పుకునేందుకు బదులుగా స్వయాన్ని ఎడ్జెస్ట్ చేసుకునే సహనశీలతా అవతారముగా కండి

చాలా మంది పిల్లలలో సహన శక్తి యొక్క లోపము ఉంటుంది, అందుకే ఏ చిన్న విషయం జరిగినా సరే ముఖం చాలా త్వరగా మారిపోతుంది, అప్పుడిక గాభరాపడి, అయితే స్థానాన్ని మార్చాలి అని ఆలోచిస్తారు లేదా ఎవరితోనైతే విసిగిపోతారో వారినైనా మార్చేస్తారు. స్వయాన్ని మార్చుకోరు, కానీ ఇతరుల నుండి పక్కకు తప్పుకుంటారు. అందుకే స్థానాన్ని లేక ఇతరులను మార్చేందుకు బదులుగా స్వయాన్ని మార్చుకోండి, సహనశీలతా అవతారముగా అవ్వండి. అందరితో స్వయాన్ని ఎడ్జెస్ట్ చేసుకోవడం నేర్చుకోండి.

స్లోగన్:- పరమార్థము యొక్క ఆధారముగా వ్యవహారాన్ని నిరూపించడము - ఇదే యోగీ లక్షణము.